క్లుప్తంగా

ముగిసిన చెస్ టోర్నీ



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని అభ్యాస స్కూల్‌లో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్‌–15 బాల బాలికల చెస్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజేందర్ సూరి నాయుడు హాజరై మాట్లాడారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు రమేశ్, నాగరాజు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



నిజామాబాద్ రూరల్: నగరంలోని ముదిరాజ్ వీధిలో భరత్ అనే వ్యక్తి అనారోగ్యానికి గురికావడంతో ఇందూర్ సర్వసమాజ్ కమిటీ కోకన్వీనర్ ఆడె ప్రవీణ్ కుమార్ శుక్రవారం రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు, కొంత నగదును అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు ఈర్ల శేఖర్, జెండా బాలాజీ ఆలయ డైరెక్టర్ వేముల దేవిదాస్, మాజీ కౌన్సిలర్ కోనేరు సాయికుమార్, మోస్రా నారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

దుర్గామాత ప్రతిష్ఠాపనకు భూమి పూజ



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్‌లో కమ్యూనిటీ హాల్ వద్ద దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కోసం శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కులానికి ఇద్దరు చొప్పున దుర్గామాత కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి వేడుకలను నిర్వహించనున్నారు.

తడిసినా.. వదలకుండా..



సిరికొండ: మండలంలోని కొండూర్‌లో ఇటీవల వరదల కారణంగా చాలా ఇళ్లు నీట మునిగాయి. దీంతో ఇంట్లోని సామగ్రి, సరుకులు, పుస్తకాలు, సర్టిఫికెట్లు వరద నీటికి తడిసిపోయాయి. ఈక్రమంలో పలువురు తడిసిన పుస్తకాలు, సర్టిఫికెట్లను ఎండ వచ్చినప్పుడల్లా ఆరబెట్టుకుంటున్నారు. కొండూర్‌కు చెందిన ముక్తవరపు విజయ్‌కుమార్ శుక్రవా రం ఇంటి ఎదుట తన పుస్తకాలు, సర్టిఫికెట్లను ఆరబెట్టగా ఈ దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

సీపీఐలో పలువురి చేరిక



నిజామాబాద్ సిటీ: ప్రజాపంథా జిల్లా నాయకుడు సీహెచ్ సాయాగౌడ్ తన అనుచరులతో కలిసి సీపీఐ పార్టీలో చేరారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ సాయాగౌడ్‌కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పేదల ప్రజల కోసం ప్రజా పోరాటాలు చేస్తున్న సీపీఐ పార్టీలోకి పలువురు చేరుతుండటం సంతోషంగా ఉందని పశ్యపద్మ అన్నారు. కార్యక్రమంలో నాయకులు కంజర భూమయ్య, పి.సుధాకర్, వై.ఓమయ్య, రాజేశ్వర్, విఠల్ గౌడ్ పాల్గొన్నారు.

రక్తదానం చాలా గొప్పది



నిజామాబాద్ అర్బన్: తల సేమియా బాధితుల కోసం రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. శుక్రవారం చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో సిద్ధి వినాయక గణేశ్ మండలిలో లక్ష్మీనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంత పద్మనాభ స్వామి అవతారంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు వరికుంట శ్రీనివాస్, పిల్లి విజయకుమార్, మణి, సునీల్ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మం భారత జాతీయ మతం

- ప్రభుత్వానికి హిందువుల పండుగలంటే చిన్నచూపు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



జిల్లా కేంద్రంలో వినాయకుడిని దర్శించుకుంటున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



పూజలందుకుంటున్న కోటగల్లి పద్మకళ గణేశ్ మండలి గణనాథుడు

సుభాష్‌నగర్/నిజామాబాద్ రూరల్ : సనాతన ధర్మం అనేది భారత జాతీయ మతం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని పలు వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి హిందువుల పండుగలంటే చిన్నచూపు అని ఆరోపించారు. ఆంక్షల పేరుతో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే డీజేలపై ఆంక్షలు ఎత్తేయాలని, పరిమితికి లోబడి సౌండ్‌సిస్టమ్‌లకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, లాభిశెట్టి శ్రీనివాస్, ప్రభాకర్, చిరు తదితరులు ఉన్నారు. నగరంలోని కోటగల్లి, కుమార్‌గల్లి, గంగస్థాన్, పెద్దబజార్‌లోని గణేశ్ మండపాల్లో నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు.



కుమార్‌గల్లిలోని శ్రీవిష్ణు గణేశ్ మండలిలో పూజలు చేస్తున్న భక్తులు



గంగస్థాన్ ఫేస్–2 శ్రీసూర్య రెసిడెన్సీలో..



పెద్దబజార్‌లోని వైఎస్ఆర్ గణేశ్ మండలిలో..

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



డీఈవోను సన్మానిస్తున్న శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు



పద్మశాలి హాస్టల్ ఎన్నికల పోరాట కమిటీ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ అర్బన్/ నిజామాబాద్ నాగారం/ సిరికొండ: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు డీఈవో అశోక్‌ను జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు నరోత్తం, శ్యామ్, విజయానంద్, రాజేశ్వర్ గుప్త , సురేశ్, విజయ్‌వర్ధన్‌లున్నారు. పద్మశాలి విద్యార్థి వసతి గృహం హాస్టల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి తర్ప–5లో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఇప్పకాయల సుదర్శన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హాస్టల్ పోరాట కమిటీ కన్వీనర్ కోటా నాగేశ్, కొండి రమేశ్, భీమర్తి రవి, కూరపాటి రమేశ్, కారంపురి వెంకటి, సిలివేరి గణేశ్, గజం శ్రీకాంత్, మచ్చ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. జేసీఐ అల్యూమినియం క్లబ్, విశ్వతేజస్ సంస్థల ఆధ్వర్యంలో నగరంలోని వీఎన్నార్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 14 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేసీఐ అల్యూమినియం జోన్ వైస్ చైర్మన్ విజయానంద్, విశ్వతేజస్ అధ్యక్షుడు తిరునగరి శ్రీహరి, టీచర్స్ డే ప్రాజెక్టు చైర్మన్ లావణ్య, జేసీఐ జోన్ ఆఫీసర్ జిల్కర్ నయన్, పూర్వాధ్యక్షులు యాదేశ్, గంగదాస్, మహిళా విభాగం పూర్వాధ్యక్షురాలు ప్రసన్న, వీణ, జేసీఐ సభ్యుడు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని చీమన్‌పల్లిలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని, సంఘ సేవకురాలు మదర్‌థెరిసా వర్ధంతి నిర్వహించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ ఠాకూర్ జితేందర్‌సింగ్, జలందర్‌రెడ్డి, ప్రసాద్, ప్రవీణ్, శంకర్‌బాబు, రాజు, నారాయణ, భూమయ్య, రాజునాయక్, సుదర్శన్, రాజిరెడ్డి, శ్రీధర్, సాయిలు, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానించిన జేసీఐ సభ్యులు



చీమన్‌పల్లిలో నివాళులర్పిస్తున్న స్థానికులు


వాడి గ్రామస్తుల ధర్నా



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై కళ్యాణి

ధర్పల్లి: ముత్యాల చెరువుతో మా గ్రామానికి ముంపు ఉన్నదని, ఆ చెరువు వద్ద మళ్లీ మరమ్మతులు చేపట్టి చెరువు కట్టను నిర్మించవద్దని వాడి గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. తెగిపోయిన ముత్యాల చెరువు వద్ద ఇరిగేషన్ అధికారులు చెరువు కట్ట తెగిపోవడానికి గల కారణాలను పరిశీలించడానికి అధికారులు శుక్రవారం వచ్చారు. విషయం తెలుసుకున్న వాడి గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడడానికి ట్రాక్టర్లపై ముత్యాల చెరువు వద్దకు వెళ్లారు. ధర్పల్లి ఎస్సై కళ్యాణి సిబ్బందితో కలిసి గ్రామస్తులను అడ్డుకొని వారిని నివారించారు. దీంతో వాడి రోడ్డు పై కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఆగ్రహించిన గ్రామస్తులు రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. చెరువు తెగి భారీ వరద గ్రామంలోకి రావడంతో ఇళ్లు, పంట భూములు కోల్పోయి ప్రాణాలతో బయటపడ్డామని గ్రామస్తులు వాపోయారు.


ఇందూరు అభివృద్ధిపై రౌండ్‌టేబుల్ సమావేశం



సమావేశంలో అభివాదం చేస్తున్న వక్తలు

నిజామాబాద్ సిటీ: ఇందూరు అభివృద్ధిపై పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసికట్టుగా ముందుకు వచ్చి ఉద్యమాలు చేపట్టాలని నిజామాబాద్ అభివృద్ధి ఫోరం పిలుపునిచ్చింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సీనియర్ జర్నలిస్టు బొబ్బిలి నర్సయ్య అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. 1931లో నిజామాబాద్ మున్సిపాలిటీగా మారి, 1987లో స్పెషల్ గ్రేడ్ మున్సిపల్‌గా అప్‌డేట్ అయి 2005లో మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిందని పేర్కొన్నారు. నుడా ఏర్పడినప్పటికీ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రభుత్వాలేవైనా మౌలిక వసతుల కల్పన జరగడం లేదన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రజా సంఘాలు, యువకులు, విద్యావంతులు, మేధావులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నాయకులు వి.ప్రభాకర్, దండి వెంకట్, రమేశ్ బాబు, పి.సుధాకర్, సబ్బని లత, డాక్టర్ కేశవులు, అలుక కిషన్, పుప్పల రవి, వై.ఓమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



సిరికొండ: మండలంలోని కొండూర్‌లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం జీఎస్టీ తగ్గించడం హర్షనీయమన్నారు. మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, గోపి, ప్రభాకర్, సుదర్శన్‌రెడ్డి, సాయాగౌడ్, విజయేందర్‌రెడ్డి, వినోద్, శ్రీనివాస్, రాకేశ్, లింబారెడ్డి పాల్గొన్నారు.

బొబ్బిలివీధిలో గాజుల ఉత్సవం



నిజామాబాద్ సిటీ: స్నేహితుల గాజుల ఉత్సవం జిల్లా కేంద్రంలోని బొబ్బిలివీధిలో ఉన్న గణేశ్ మండపంలో శుక్రవారం నిర్వహించారు. బొబ్బిలివీధికి చెందిన స్థానిక మహిళలు తమ స్నేహితురాళ్లకు గాజులు బహూకరించారు. స్నేహితులతో కలిసి గాజులు మార్చుకోవడం గొప్ప అనుభూతిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాధిక, సాధన, హర్షిత, రంజిత, లత, స్వప్న, స్రవంతి, వెన్నెల, నవనీత, శ్రావ్య, కాజోల్, అక్షర, లావణ్య, అరుణ, కవిత, కమల, గల్లీ వాసులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

సుభాష్‌నగర్: నగరంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఈ నెల 27న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర హమాలీ, దడువాయి, చాట, గుమస్తా, స్వీపర్ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య కోరారు. శుక్రవారం నగరంలోని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని గుమస్తా సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పరశురాం, శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్, రణం రవీందర్ గౌడ్, బాలాంజనేయులు, శివ, అనసూయ, నరసయ్య, సుధాకర్ గౌడ్, నరేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: తెలంగాణ బహుజన బీడీకార్మిక సంఘం రెండవ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో ఉన్న కార్యాలయంలో సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సిద్ధిరాములు మాట్లాడుతూ... ఈనెల 11, 12న జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: పంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించే సదస్సుకు కార్మికులు హాజరు కావాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేపీ గంగాధర్ కోరారు. సదస్సు వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. నాయకులు దుబ్బాక మోహన్, లక్ష్మణ్, గంగరాజం, రామయ్య తదితరులు ఉన్నారు.

అధ్వానంగా సారంగపూర్ రోడ్డు





సారంగపూర్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు

- ఇబ్బందిపడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్ : సారంగపూర్‌లోని రహదారి అధ్వానంగా మారింది. ఈ ప్రాంతంలోని రోడ్డు పూర్తిగా గుంతలమయంగా ఉండడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ దారి గుండా ప్రయాణించాలంటనే వాహనదారులు జంకుతున్నారు. రోడ్డు సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు లైన్ల రోడ్డు మంజూరైనా..

సారంగపూర్ రోడ్డు నాలుగు లైన్లుగా మార్చేందుకు నిధులు మంజూరైనా పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి సమయాల్లో, వర్షాలు బాగా కురిస్తే అసలు గుంతలు చేరిన నీటితో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా గుంతలు



సారంగాపూర్‌లో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి, ఈ ప్రాంతంలో ఏర్పడిన గుంతలతో ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– బోదాస్ సాయిరాం, వివేకానంద యూత్ సభ్యుడు

అధికారులు పట్టించుకోవాలి



రోడ్డు సమస్యను పరిష్కరించాలని గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువైంది. చివరకు రోడ్డును పునరుద్ధరించాలని కోరినా అధికారులు స్పందించడం లేదు. పాలకులు స్పందించాలి

– పల్లపు అంజి, వివేకానంద యూత్ సభ్యుడు

సంక్షేమ పథకాలతో ప్రజల్లో సంతోషం





క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- ప్రజలకు ఏకష్టం వచ్చినా అండగా ఉంటా
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో 200 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. సిరికొండలో 19, ధర్పల్లిలో 2, జక్రాన్‌పల్లిలో 42, ఇందల్వాయిలో 26, డిచ్‌పల్లిలో 60, మోపాల్‌లో 37, నిజామాబాద్ రూరల్‌లో 14 లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తనవంతు బాధ్యతగా ముందుంటానని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారిని ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: జిల్లా కేంద్రంలోని రూరల్ క్యాంప్ కార్యాలయంలో డిచ్‌పల్లి మండలంలోని 60 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, పార్టీ నాయకులు తారాచంద్ నాయక్, డాక్టర్ షాదుల్లా, గ్యానాజి గంగారెడ్డి, సాగర్, లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



ఘన్‌పూర్‌లో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



గడ్కోల్‌లో..



గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న ఇందూరు యువత సభ్యులు

డిచ్‌పల్లి/ సిరికొండ/ నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. గురువారం, శుక్రవారం రాత్రి వినాయక విగ్రహాలను అందంగా అలంకరించిన వాహనాల్లో భజన పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నిర్వాహకులు శోభాయాత్ర నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం బాసర నదిలో నిమజ్జనం చేశారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. సీపీ సాయి చైతన్య, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గింజుపల్లి వేణు, కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్, ప్రశాంత్ కుమార్, శివరాత్రి ఆంజనేయులు, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం



కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసు

మోపాల్: పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంతో సేవాభారతి, మాధవ స్మారక సేవా సమితి ఇందూర్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ ప్రాంత సంయోజకులు వాసు పేర్కొన్నారు. శుక్రవారం నగరశివారులోని బోర్గాం(పి)లో సేవాభారతి, మాధవ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందంజలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, మాధవ స్మారక సేవా సమితి అధ్యక్షుడు మర్రి కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ నర్సారెడ్డి, డిచ్‌పల్లి ఎంఈవో యెండల శ్రీనివాస్‌రెడ్డి, బలవత్రి గణేశ్, గంగనర్సయ్య, దాసరి గంగాధర్, ప్రజ్ఞాభారతి శ్రీనివాస్, అర్గుల సత్యం, కల్లెడ వెంకటేశ్, నగర పుర ప్రముఖులు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: జీవిత బీమా ప్రతి ఒక్కరి జీవితాల్లో భాగం కావాలని ఏసీపీ రాజవెంకటరెడ్డి అన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి నిర్వహించిన ఎల్ఐసీ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న బీసీ హాస్టల్‌లో ఎల్ఐసీ గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అందరూ బీమా చేసుకోవాలని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గోపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏజెంట్లకు, ఉద్యోగులకు పాలసీదారులకు డాక్టర్ జి సాయి ప్రసాద్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే సుమారు 15 మందితో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎల్ఐసీ మేనేజర్ సక్రు, ఏబీఎం కాశీనాథ్, ఇన్‌చార్జి రమణ, ఎల్ఐసీ చీఫ్ అడ్వయిజర్ కోటగిరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.